# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 2 | మే | 2025 | పేజీలు: 5




జగదాంబ మాత సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర విగ్రహ ప్రతిష్టాపన

2

# రాజంపేట మండలంలో రైతుల ఆర్థిక సంక్షోభం

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమాలీ కొరతతో ఆగిన కార్యకలాపాలు



**రాజంపేట మే 1 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలో వేల ఎకరాల్లో సాగైన వరి పంట రైతులకు ఆర్థిక భారంగా మారింది. తక్షణ నగదు అవసరాలతో పచ్చి ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయిస్తూ రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ ధాన్యం ధర రూ.1850%–%1950 మధ్య ఉండగా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కనీస మద్దతు ధర రూ.2320గా ఉన్నప్పటికీ, హమాలీ కొరత మరియు అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొనుగోలు ప్రక్రియ ఆలస్యమవుతోంది. దీంతో రైతులు దళారులపై ఆధారపడి, క్వింటాల్‌కు రూ.250 నష్టాన్ని చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శివాయిపల్లి, ఆరేపల్లి గ్రామాల్లో తీవ్ర సమస్యలు గ్రామాల్లో అమాలీ కొరతతో కొనుగోలు కేంద్రాలు ఆగిపోయాయి. తేమశాతం 16%గా ఉన్నప్పటికీ, పది రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో రవాణా, నిల్వ సమస్యలు తీవ్రమయ్యాయి. హమాలీల కొరత వల్ల ధాన్యం తరలింపు వేగవంతం కాక, రైతులు ఆందోళనలో ఉన్నారు. దళారులు తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి లాభాలు ఆర్జిస్తుండగా, రైస్ మిల్లర్లు ఉడికించని ధాన్యాన్ని కల్తీ చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు. బాయిల్డ్ రైస్ మిల్లర్లు కూడా తక్కువ ధరకు సేకరణ చేస్తూ రైతులపై ఆర్థిక భారం మోపుతున్నారు.

### రైతుల డిమాండ్లు

రైతులు ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతున్నారు. రాజంపేట మండలంలో ధాన్యం ఉత్పత్తి ఎక్కువగా ఉన్నందున, అధికారులు చొరవ తీసుకొని అదనంగా 10 మంది హమాలీలను నియమించి, కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మా ధాన్యం పది రోజులుగా నిలిచిపోయింది. హమాలీలు తక్కువగా ఉండడం వల్ల కొనుగోలు జరగడం లేదు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉంటుంది, అని స్థానిక రైతు నాయకుడు ఒకరు తెలిపారు.

### దళారులు, మిల్లర్లపై చర్యలు అవసరం

దళారులు, రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకొని, గిట్టుబాటు ధరను నిర్ధారించాలని రైతులు అధికారులను కోరుతున్నారు. ఈ సీజన్‌లో సమర్థవంతమైన చర్యలు తీసుకోకపోతే, రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతారని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అధికారులు రైతుల గోడును ఆలకించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, నష్టాలను తగ్గించే దిశగా చర్యలు చేపట్టాలని అన్నదాతలు కోరుతున్నారు.లిసూచనలులి అధికారులు రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, శివాయిపల్లి, ఆరేపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పునఃప్రారంభించాలి. దళారులు, రైస్ మిల్లర్ల మోసాలను అరికట్టేందుకు కఠిన నిఘా వ్యవస్థను అమలు చేయాలి. రైతులకు కనీస మద్దతు ధర అందేలా పారదర్శక కొనుగోలు విధానాన్ని అమలు చేయాలి.రైతుల ఆవేదనను అధికారులు గుర్తించి, వారిని ఆదుకోవాలన్నారు.

## వరి ధాన్యం తరలించడంలో జాప్యం ఎందుకో?



2

ప్రతి కొనుగోలు కేంద్రంలో సమస్యల తీష్ట..?

రైతులకు చెప్పుకోలేనన్ని బాధలు..?

ఖరీఫ్ సీజన్ వచ్చే సూచనలు కనిపిస్తున్నాయని అనుమానం



## సమ్మెను విరమించండి

తె.యూ వైస్ ఛాన్సలర్ యాదగిరి రావు

పి.టి.ఎల్ ఉద్యోగ భద్రతకు ప్రభుత్వం సానుకూలం

సమ్మెను విరమింపజేసిన వీసీ యాదగిరి రావు

2



# జగదాంబ మాత సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర విగ్రహ ప్రతిష్ఠాపన

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 01. వర్ని మండలం ఆంతాపూర్ తండ లో నూతనంగా నిర్మించిన జగదంబ మాత సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి పౌరాదేవి పీఠాదిపతి సంత్ బాబుసింగ్ మహారాజ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పోచారం సురేందర్ రెడ్డి బంజారా సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీ బద్యనాయక్ తండ నాయక్ కారిభారి లు మండల ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



# సమ్మెను విరమించండి

కామారెడ్డి ప్రజాజ్యోతి మే 1. స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం లెక్చరల్ అసోసియేషన్ పిలుపు మేరకు గత పది రోజులుగా రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో నిరవధిక సమ్మెను చేస్తున్న పి.టి.ఎల్ (పార్ట్ టైం లెక్చరర్) అధ్యాపకుల సమ్మెలో బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో చేపట్టిన మహా ధర్నా విజయవంతమై ప్రభుత్వం దృష్టికి పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పలువురు ప్రజా ప్రతినిధుల, నాయకుల నుండి వెళ్ళగా ప్రభుత్వం రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి ద్వారా ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిచ్పల్లి, భిక్కనూర్, సారంగాపూర్ క్యాంపస్ లోని పార్ట్ టైం అధ్యాపకులు నిరవధిక సమ్మెలో పాల్గొనగా, తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యదగిరిరావు పార్ట్ టైం అధ్యాపకుల సమ్మె టెంట్ వద్దకు వచ్చి ప్రభుత్వం మీ సమస్యలపై సానుకూలంగా స్పందించిందనీ, త్వరలోనే మీ సమస్యలు పరిష్కారం అవుతాయని ఉన్నత విద్యా మండలి చైర్మన్ తమకు తెలిపారని అన్నారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించడంలో నేనెప్పుడూ ముందుంటానని వీసీ తెలిపారు. కావున మీరు సమ్మెను విరమించి విధులలో చేరాలని వారిని కోరారు. ఈ సందర్భంగా తె.యూ పార్ట్ టైం అధ్యాపకులు మాట్లాడుతూ, గత పది రోజులుగా నిరవధిక సమ్మెకు సహకరించిన అన్ని యూనివర్సిటీల పార్ట్ టైం అధ్యాపకులకు, అందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు

# మే డే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం

**లేబర్ కోడుల రద్దుకై కేంద్ర ప్రభుత్వంతో పోరాడుదాం**

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్**



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 1.** మేడే సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను రద్దుచేసి కొత్త 4 లేబర్ కోడ్ లను తీసుకురావడం కార్మిక ద్రోహం అని అన్నారు. వీటికి నిరసనగా మే 20న దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మంది కార్మికులకు మాత్రమే ఉద్యోగ భద్రత తగిన వేతనాలతో జీవిస్తున్నారని మిగతావారు బతుకు భద్రత లేక కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కోర్టుల గురించి గొప్పలు వల్లించే కేంద్ర ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చివరికి కార్మికులు జీవించడానికి సరిపడే వేతనాలు ఇవ్వాలని పోరాడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో బిజెపి కేంద్ర ప్రభుత్వం 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేస్తూ మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోట్స్ ఆమోదించి అమలు చేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మారుతారని అన్నారు. వేతనాల గురించి బేరసరాలు లేకుండా చేయడం అధిక పనిగంటలు, నియమిత కాలపరిమితి గల ఎంప్లాయ్మెంట్ ఉండే విధంగా నిబంధనలు పరిశ్రమల మూసివేత కార్మికుల తొలగింపునకు సులభ తర అవకాశాలను కోర్సులో పొందుపరచాలని అన్నారు. ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అసంకటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదని అన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్లు కార్మికులరైజేషన్ చేసి ప్రభుత్వమే కార్మికుల రిక్రూట్మెంట్ చేసుకోవాలని, ఏజెన్సీ వ్యవస్థలను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రతకై జీవించడానికి సరిపడే వేతనాలు పెన్షన్ పెంపు కార్మిక వ్యతిరేక లేబర్ కోర్సు అమలు నిలుపుదల కోసం మే డేస్ పూర్తిగా మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని, హక్కుల కోసం పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్, సిఐటియు నాయకులు రాజ నర్సు, ప్రభాకర్, మహబూబ్, సంతోష్, ప్రవీణ్, ప్రభు, దీవెన, శివ, రాజవ్వ, సువర్ణ, సాయవ్వ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం తరలించడంలో జాప్యం ఎందుకో...?

**ప్రతి కొనుగోలు కేంద్రంలో సమస్యల తీష్ట..?**

**రైతులకు చెప్పుకోలేనన్ని బాధలు..?**

**ఖరీఫ్ సీజన్ వచ్చే సూచనలు**

**కనిపిస్తున్నాయని అనుమానం**

**రామారెడ్డి మే 01 (ప్రజా జ్యోతి)** ఆరుకాలం కష్టించి కుటుంబ సభ్యులతో సమేతంగా అన్నదాత ఎంతో కొండంత ఆశలతో వ్యవసాయం చేస్తే అందులో వరి రకం వరి ధాన్యాన్ని పండించడానికి ముగ్గు చూపుతున్నారు. ఈ ఏడు వాతావరణ దృశ్య వరి కి రోగాలు రావడం ఓకే ఎత్తు అయితే భూగర్భ జలాలు అడుగంటడం మరో గుద్దిబండలా మారింది. ఇలా అన్ని యాస ప్రయాసలకు ఓర్చి పంట పండిస్తే మిగిలేది ఏమిటి అని ప్రశ్నించుకుంటున్నా రైతు. ఈ యొక్క వరి కోతకు వచ్చి సుమారు 30 రోజుల పైనే అవుతున్న వరి కొనుగోలు కేంద్రాలలో కుప్పలు కుప్పలుగా ఎటు చూసినా కనుచూపుమేర ఉన్న కుప్పలు ఉన్నట్టుగానే ఉన్నాయి. కొనుగోలు జాప్యం ఎందుకు జరుగుతుంది. గతంలో సహకార సంఘాలు కొనుగోలు చేసినప్పుడు తర్జనభజనగా మరికొనుగోలు ధాన్యం సాఫీగా జరిగేదని అని రైతులంటున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా సంఘాలు బలోపేతం కావాలని వారి కోసం ప్రత్యేకంగా ఐకెపి సెంటర్లకు కొనుగోలు చయుమని కలెక్టర్ లా ద్వారా సూచనలు ఇచ్చారు. ఎందుకు సంబంధించిన ప్రణాళిక ప్రకారం వారికి ట్రైనింగ్లు కూడా ఇవ్వడం జరిగింది. సెంటర్లకు ఇన్చార్జిలను అప్పగించారు. ముఖ్యంగా కోఆర్డినేట్ ఎలా ఉండాలి. వరి ధాన్యాన్ని ఎలా సేకరించలి. వాటిని తరలింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వీటన్నిటిపై ట్రైన్ అయిన ఎక్కడ..? వడ్లు తరలించడంలో గల జాప్యం కు సంబంధించిన కారణం ఏమిటి..? అని రైతులు ఆపోతున్నారు. ఇలాగే కొనుగోలు కేంద్రాలలో వడ్లు వెనువెంటనే ధాన్యాన్ని తరలించడంలో అలసత్వం వహిస్తే కొనుగోలు దేవుడెరుగు రైతు మాత్రం గుండె పగిలే అవకాశం లేకపోలేదు. అదేవిధంగా కొనుగోలు సెంటర్లలో రైతులకు ఇబ్బంది లేకుండా టెంట్లు లేకపోవడం, ఎండ తీవ్రత వల్ల సరైన మంచినీరు అందకపోవడం, ముఖ్యంగా విద్యుత్ సరఫరా లేకపోవడం చీడపీడలతో రైతులు,బెంబేలెత్తిపోతున్నారు.చిమ్మ చీకటిలో వరికుప్పల వద్ద పడుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. ఓ మండల కేంద్రంలోని సెంటర్ రోడ్డు వైపు వరి ధాన్యం కు సంబంధించి విద్యుత్ దీపాలు లేకపోవడం వారు చిమ్మ చీకటిలో సతమతమవుతున్న రైతులు వీరుని పట్టించుకునే వారు ఎవరు.. వీరు రైతులు కారా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక సెంటర్ల విషయానికి వస్తే దీనికి తోడు హమాలీల కొరత, ఇవన్నీ ఈ రబి సీజన్లో సమస్యలు తలెత్తాయి. కొనుగోలు సెంటర్ల కోఆర్డినేటర్లను అడగగా మాకు ఒక్కొక్కరికి రెండేసి మూడేసి సెంటర్లు ఇన్చార్జి ఉన్నాయి. ఎక్కడ స్థిరంగా ఉండడం జరగడం లేదు. ముఖ్యంగా హమాలీల కొరత వల్ల జాప్యం జరుగుతుందనడం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోసిన వరి ధాన్యం పోసినట్లు గాని కొనుగోలు కేంద్రాలలో కనువిందుగా కనిపిస్తున్నాయి. వాతావరణ దృశ్య రైతులు ప్రాణాలను గుండెలో పెట్టుకొని ఆకాశం వైపు చూస్తున్నారు. ఈ యొక్క వడ్ల తరలింపు పూర్తయ్యేసరికి ఖరీఫ్ సీజన్ వచ్చే అవకాశం ఉంటుందేమో అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికార యంత్రంగా స్పందించి వారి ధాన్యాన్ని తరలించాలని రైతులు కోరుతున్నారు.



# టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో మే డే

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ .. కార్మికుల ఐక్య పోరాటాలతో సమస్యలు పరిష్కారం...**

**కార్మికుల చట్టాలు సక్రమంగా అమలు చేయాలి... టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ ...**

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 1.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ మెయిన్ రోడ్డులో గల టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయంలో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో గురువారం మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ జెండా ఆవిష్కరించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ మధ్యకాలంలో వార్తలు బలంగా రాస్తున్న సందర్భంగా, అక్రమాలను నిజాయితీగా బయటకు వెలుగులోకి తీసుకువస్తున్న సందర్భంలో జర్నలిస్టులపై దాడులు చేయడం మామూలు విషయంగా మారిపోయిందని, అక్రమంగా కేసులు పెడుతున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడంతో దుండగులు జర్నలిస్టులపై రెచ్చిపోతున్నారని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులకు నేటి రోజుల్లో విలువ లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక కార్మికుల శ్రమ దోపిడీ ఎప్పుడూ జరుగుతూనే ఉందని వారికి సుప్రీంకోర్టు అమలుపరిచిన సరైన చట్టాలు అమలుపరచడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. కార్మికుల త్యాగ ఫలితంగానైనా వారికి సరైన న్యాయం జరగాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ శీర్లవ%శీ%చ కృష్ణమాచార్యులు మాట్లాడుతూ మేడే అంటేనే కార్మికుల పండగ అని కార్మికులు తమ హక్కులు సాధించుకున్న రోజు మేడే అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు కార్మికులు ఎన్నో రోజులు పోరాడే సాధించుకున్న తమ హక్కులను కాలరాస్తున్నాయన్నారు. తమ ఆకులను సాధించుకునేందుకు కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాడాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.కరుణాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాకూరి మోహన్, ఎలక్ట్రానిక్ మీడియా కో కన్వీనర్ దశరథ్, జిల్లా ఉపాధ్యక్షుడు జమాల్పూర్ లక్ష్మణ్, కోశాధికారి రాములు, జాయింట్ సెక్రెటరీ సంజీవ్, సభ్యులు బంగారి తదితరులు పాల్గొన్నారు.

# మే డే సందర్భంగా మునిసిపల్ కార్మికులకు సన్మానం

నిజామాబాదు ప్రజాజ్యోతి న్యూస్ ఆర్మూర్ పట్టణములోని జిరాయత్ నగర్ హనుమాన్ మందిర కమిటీ హాల్ %ఎ% కన్వెన్షన్ లో మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్, ప్రముఖ న్యాయవాది సంగీతా ఖాందేష్ గారి ఆధ్వర్యములో గత 15 సం,, లుగా తమ ప్రాంతములో చేసిన సేవలకు కృతజ్ఞతగా మున్సిపల్ కార్మికులకు మేడే సందర్భంగా శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ గారు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగా గౌడ్ గారు, పీసీసీ మాజీ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్ గారు మొదలగు వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయిబాబా గౌడ్ గారు మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. కార్మికుల సేవలకు గుర్తించి సన్మానం చేయడం గొప్ప విషయమని సంగీతా ఖాందేష్ గారికి అభినందించారు. కార్మికులతో పాటు ఆర్మూర్ పట్టణాన్ని స్వఛ్ ఆర్మూర్ గా తీర్చి దిద్దడములో ప్రధాన పాత్ర పోషిస్తున్న సానిటరీ అధికారి గజానంద్ గారికి కూడా శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో సానిటరీ అధికారి గజానంద్ గారు, కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ సత్యం గారు, మక్కల సాయినాథ్ గారు,గోక శరత్ గారు జంబి హనుమాన్ కమిటీ మాజీ చైర్మన్ చౌకే లింగం గారు, జిరాయత్ నగర్ హనుమాన్ మందిర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అంబల్ల తిరుపతి గారు, కార్యదర్శి నూకల శేఖర్ గారు,



గౌరవ అధ్యక్షులు విట్టోబ శేఖర్ గారు, మాజీ అధ్యక్షులు మానకొండూరు భాస్కర్ గారు, కోశాధికారి కర్తన్ నవీన్ గారు, రమణ గారు, రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షులు జిందమ్ నరహరి గారు, గుల్జార్ జవాన్ శంకర్ గారు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సేవలు అభినందనీయం

ప్రజాజ్యోతి నిజామాబాద్, ప్రతినిధి: జర్నలిస్టులు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ అన్నారు. ప్రతి యేటా వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం ఆదర్శనీయమన్నారు. గురువారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఏసీపీ నారాయణ ప్రారంభించారు.జిల్లాలో ఎండలు మండుతున్నాయని వివిధ పనుల కోసం నగరానికి వచ్చే ప్రజలు మంచి నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.వేసవి దప్పిక తీర్చేందుకు జర్నలిస్టుల తరహాలో స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మైనర్ డ్రైవింగ్ పై నిరంతరం స్పెషల్ డ్రైవ్ ఉంటాయని తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.మైనర్ లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు



## సీజ్ చేసిన ఇసుక వేలం పాట నిర్వహించారు

బాల్కొండ ఆర్ సి మే 1 ప్రజాజ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని బెజ్జోరా గ్రామంలో ఎలాంటి ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండా గత నెల 29న నిల్వ ఉంచిన 25 ఇసుక ట్రాక్టర్ ట్రిప్పులను సమాచారం మేరకు రెవెన్యూ, పోలీస్ అధికారులు ఇటీవల సీజ్ చేశారు.సీజ్ చేసిన ఇసుకను గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ మొహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలం లో ఏడుగురు వ్యక్తులు వేలంలో పాల్గొనగా 22 వేల రూపాయల నుంచి ప్రారంభమైన ఇసుక వేలం పాట చివరికి బాబాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ సమీర్ 51,000 రూపాయలకు దక్కించుకున్నాడు. ఈ డబ్బులు ను ప్రభుత్వ ఖజానాకు చెల్లించాక ఇసుకను తీసుకెళ్లాలని తహసిల్దార్ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ మల్లేష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరి మైనార్టీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు దరఖాస్తుల సేకరించబడును

### ప్రిన్సిపాల్ డాక్టర్ ముబిల్ ఖాన్




కోటగిరి, మే 1, ప్రజా జ్యోతి. కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో 2025 - 26 సంవత్సరానికి విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ఎంపీసీ ,బైపీసీ ,ఇంగ్లీష్ మీడియం మొదటి సంవత్సరం అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ మొబిన్ ఖాన్ గురువారం ఒక ప్రత్యేకంగా తెలిపారు మైనార్టీ రెసిడెన్సి జూనియర్ కళాశాలలో 75% మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగింది 25% లో బీసీలకు 10, ఎస్సీలకు 4 ,ఎస్టీలకు 4 , ఓసి లకు 2 , సీట్లు రిజర్వేషన్ కరార్ అయినట్లు ఆయన తెలిపారు పదో తరగతి చదువుకున్న మెరిట్ విద్యార్థులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలన్నారు దరఖాస్తులను నేరుగా కళాశాలలోని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు విద్యార్థులకు ఏదైనా సలహాలు సందేహాలు ఉంటే ప్రిన్సిపల్ యొక్క సెల్ నెంబర్ 9154365020, 9493040786. నెంబర్లకి కాల్ చేసి ఒకసారిల హాలు సూచనలు పొందవచ్చు అని తెలిపారు మొదటి దశ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి 1- 5-2025, విద్యార్థులు దరఖాస్తు చేసుకునే చివరి తేదీ 30-06-2025. లోపల దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్మే డాక్టర్ మొబిన్ ఖాన్ తెలిపారు.



## ఘనంగా మే-డే వేడుకలు

### జెండాను ఎగరవేస్తున్న జిల్లా కార్యదర్శి అల్తాఫ్, నాయకులు

బాల్కొండ ఆర్ సి మే 1 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో 139వ మే-డే పోరాట స్ఫూర్తితో, కార్మిక వ్యతిరే లేబర్ కోడ్లను త్రిప్పికొడదాం. భీమ్‌గల్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం మే-డే సందర్భంగా ఐఎఫ్టియు ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి సయ్యద్ అల్తాఫ్ నాయకులు, కార్మికులతో కలిసి జెండా ఎగరవేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం (ఎమ్మెల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బి.భాస్కర్ మాట్లాడుతూ. మే-1 పోరాట స్ఫూర్తితో అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దాం.పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని వ్యతిరేకద్దాం. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను త్రిప్పికొడదాం. ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ,విదేశీ బడా కార్పోరేట్లకు కట్టబెట్టడాన్ని ప్రతిఘటిద్దామని,ఆపరేషన్ కగార్ పేరుతో కర్రెగుట్టల్లో ఆదివాసుల పై జరుపుతున్న కాల్పులు ఉపసంహరణ చేసి శాంతి చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ జిల్లా సెక్రెటరీ భాస్కర్, సభ్యులు గంగారెడ్డి, అంజుమ్ అలీ,జావీద్, సయ్యద్ గఫార్, నయూమ్,ఇక్బాల్, ఫహీం, డాక్టర్ రెహమాన్, రఫీ, చాంద్ పాషా,రషీద్,రైస్,గంగాధ్, గంగామల్లు, ఖలీం,అచ్చన్న, గోపు బాలయ్య, డా"రహీం తదితరులు పాల్గొన్నారు.



## తొర్లికొండ పాఠశాలలో వేసవి సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన జక్రాన్ పల్లి మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్

నిజామాబాదు రూరల్ ఆర్ సి ప్రజాజ్యోతి ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిజామాబాద్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సాఫ్ట్ బాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జక్రాన్ పల్లి మండల విద్యాధికారి మరియు తొర్లికొండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ మూడెడ్ల శ్రీనివాస్ ప్రారంభించి సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సెల్ ఫోన్లో ఆటలు వద్దు మైదానంలో క్రీడలు ముద్దు అని తెలియజేస్తూ ఈరోజు నుండి జూన్ ఆరో తేదీ వరకు ఉదయం మరియు సాయంత్రం ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన వేసవి సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని మంచి మెలకువలు నేర్చుకొని రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొనాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం మరియు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్, సీనియర్ క్రీడాకారులు వినయ్, తిరుపతి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి మేరకు కులగణన

### సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 01. కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి మేరకు కులగణనకు కేంద్ర కేబినెట్ ఆమోదించిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రో ఇండస్ట్రీకార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ కలిసి పుష్పగుచ్ఛం తో ధన్యవాదాలు తెలిపారు.



## ఫరీద్ పేటలో పూర్వ విద్యార్థుల బడి బాట

మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 1 ఫరీద్ పేట గ్రామములో ఊరు బడిలో ఓనమాలు దిద్ది ఉన్నత స్థానంలో ,ఉన్నత ఉద్యోగాల్లో,వ్యాపార రంగాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యములో ఆధ్వర్యములో గురువారం ఇంటింటికి తిరుగుతూ బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వవిద్యారులు అసిస్టెంట్ ప్రొఫెసర్ వి శంకర్ మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులు,ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టి పూర్వ ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి, ఊరు బడిని బతికించుకోవడం ప్రతి పూర్వ విద్యార్థిదే బాధ్యత అన్నారు. పాఠశాలలో 6 వ తరగతి నుండే ఐఐటి,నీట్ పోటీ పరీక్షలకు అనుగుణంగా విద్య బోధన ఉండే విధంగా బాధ్యత పూర్వ విద్యార్థులు తీసుకుంటారని, పాఠశాల మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు తగిన ఆర్థిక వనరులు కల్పించేందుకు పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూత ఇచ్చేందుకు సందిద్ధమని అన్నారు. మన ఊరు - మన బడి - మన బాధ్యత అన్న నినాదంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా అందరూ కృషి చెయ్యాలని అన్నారు. ప్రతి తల్లి తండ్రులు మన ఊరు బడిలో మీ పిల్లలని చేర్పించాలని ఇల్లు ఇల్లు తిరుగుతూ తల్లి తండ్రులకి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమములో పూర్వ విద్యార్థులు పల్లె రమేష్ గౌడ్, ఎంఈఓ రాం మోహన్ రావు,సి ఐ, వెంకట్ రాజ్ గౌడ్, ఉపాధ్యాయులు కొంగల వెంకట్, బట్ట రాజు, లక్ష్మీరాజం, దీపక్ గౌడ్, వెంకట్ రాములు,చిన్నయ్య,బట్టెంకి బాలరాజు, గోపాల్ రెడ్డి,సాయి రెడ్డి,శ్రీకాంత్, బాలరాజు గౌడ్, ఎల్ల గౌడ్,సురేష్,నాగరాజు,సత్యం రెడ్డి,వీర చారి, లక్ష్మీనారాయణ లతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు పదో తరగతి పరీక్షల్లో అద్భుత ప్రతిభ

రాజంపేట మే 01 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు 2025 పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అసాధారణ ప్రతిభను కనబరిచి మండల స్థాయిలో టాపర్లుగా నిలిచారు. గుర్రాల వర్షశ్రీ 600 మార్కులకు 552 మార్కులు సాధించి మొదటి స్థానం, తాండూరి మానస 549 మార్కులతో రెండో స్థానాన్ని దక్కించుకున్నారు. మొత్తం 333 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరుకాగా, 329 మంది ఉత్తీర్ణత సాధించి 98.79% ఉత్తీర్ణత శాతంతో మండలాన్ని గర్వపడేలా చేశారు. ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని మాజీ ఎంపీటీసీ అందాల రమేష్, విద్యార్థినులను ప్రత్యేకంగా సన్మానించారు. టాపర్లకు శాలువాలు కప్పి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందాల రమేష్ మాట్లాడుతూ, బయటి సంస్కృతి పిల్లల చదువుకు అనుకూలంగా లేదు. హాస్టల్‌లో ఉంటూ నిబద్ధతతో చదువుకోవడం వల్లే ఈ విద్యార్థినులు ఉన్నత ఫలితాలు సాధించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి పూర్తి మద్దతు అందించాలి, అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీవాణి, విద్యార్థినులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ విజయంతో విద్యాలయంలో ఆనందోత్సాహ వాతావరణం నెలకొని, మండల వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. కేజీబీవీ విద్యార్థినుల విజయం, విద్యా రంగంలో నాణ్యమైన విద్య మరియు హాస్టల్ సౌకర్యాలు అందించడం ద్వారా గ్రామీణ, వెనుకబడిన వర్గాల బాలికలను సాధికారత చేయవచ్చునడానికి నిదర్శనం. వారి ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం.

# సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



ఎల్లారెడ్డి మే -1 (ప్రజా జ్యోతి) మేడే కార్మికుల త్యాగాలను, పోరాట చరిత్రను గుర్తుచేసే మహత్తర దినోత్సవం అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ ఇది శ్రమికుల శబ్దానికి ఒక ప్రపంచవ్యాప్త ప్రతిధ్వని. 1886 మే 1న అమెరికాలో జరిగిన హయ్‌మార్కెట్ పోరాటం ప్రపంచ కార్మిక ఉద్యమానికి చరిత్రాత్మక మలుపు తీసుకొచ్చింది. శ్రమికులు 8 గంటల పని దినం కోసం తమ జీవితాలను పణంగా పెట్టారు. ఈ పోరాటమే నేటి ప్రపంచ కార్మికులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఈ తరహా త్యాగాల ఫలితంగా మనకు ఇవాళ చిన్నపాటి హక్కులు అందుబాటులో ఉన్నాయి. కానీ నేటి పరిస్థితుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్నోం అవినీతి, పుట్టిన పేదరికం, కాంట్రాక్టు విధానం, కార్మిక హక్కుల అవమానం, కార్పొరేటీకరణ వలన ఉపాధి లోపం, నిరుద్యోగం, న్యాయమైన వేతనాలపై అనిశ్చితి. ఇలాంటి సందర్భంలో మేడే మనందరికీ ఒక జ్ఞాపకం %-% శ్రమకు గౌరవం ఇవ్వాలనే, కార్మికులను కేవలం శక్తిగా కాకుండా ఒక మేధస్వరూపంగా గుర్తించాలనే భావనతో మన హక్కుల కోసం నిరంతరం పోరాడాలని ఆమె సూచించారు. దేశంలో కార్మికులు హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గతంలో సాధించుకున్న హక్కులను చట్టాలను బిజెపి మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని ఉన్న చట్టాలను రక్షించుకునేందుకు పోరాటాల శరణ్యమని కార్మికులందరూ పోరాటాలకు సిద్ధం కావాలని బిజెపి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లెబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక హక్కులను తొలగిస్తుందని మేడే స్ఫూర్తిగా మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు అందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకన్న, దేవకర్న, మహేందర్,సాయన్న, విజయేందర్, వేణు గౌడ్, శ్యామ్, సద్దాం,విజయ్, మహేందర్, సాయిబాబు, రాములు, పద్మ,శోభ, లలిత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భూలోకం చలపతిరావు జయంతి వేడుకలు

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో భూలోకం చలపతిరావు జయంతి వేడుకల సందర్భంగా నగరంలోని స్నేహ సొసైటీలో ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజాంబాద్ జిల్లా సైక్లింగ్ సంఘం ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ సుబేదార్ మాట్లాడుతూ జిల్లాలో , రాష్ట్రంలో సైక్లింగ్ క్రీడకు భూలోకం చలపతిరావు ఎంతో కృషి చేశారన్నారు. జిల్లా ,రాష్ట్ర జాతీయ స్థాయిలో చాలామంది సైక్లింగ్ క్రీడాకారులను తయారు చేశారన్నారు. నిజామాబాద్ జిల్లాకు చలపతి రావు 35 సంవత్సరాలు సైక్లింగ్ సేవలందించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చినారు ఆయన ఆశయం ప్రకారము చలపతిరావు కుమారుడు భూలోకం విజయకాంత్ రావు సైకిలింగ్ ను జిల్లాను జిల్లాలో రాష్ట్రంలో మరింత ముందుకు తీసుకెళ్తున్నారని ఇది గొప్ప విషయము అని అన్నారు. అలాగే నిజామాబాద్ ఫైర్ అధికారి అయినటువంటి పి నర్సింగరావు మాట్లాడుతూ సైకిల్ క్రీడకు జిల్లాలో ,రాష్ట్రస్థాయిలో ఎంతో అభివృద్ధికి కృషిచేసి ఎంతోమంది సైకిల్ జాతీయస్థాయిలో పాల్గొనే విధంగా చేశారని గుర్తు చేశారు. ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ సైకిల్ అంటే చలపతిరావు అని సైక్లింగ్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. జిల్లా , రాష్ట్ర కార్యదర్శి బి. విజయకాంత్ రావు మాట్లాడుతూ తన తండ్రి ఆశయాల మేరకు సైక్లింగ్ క్రీడను జిల్లాలో రాష్ట్రంలో ముందుకు తీసుకెళ్లి సైక్లింగ్ క్రీడా ను మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానన్నారు. స్నేహ సొసైటీలో పిల్లలకు పండ్లు , అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య,జిల్లా సైకిల్ కోశాధికారి సురేందర్, సి ఎస్ గంగాధర్ దుర్గా మల్లేష్ ,వినోద్ ,ప్రవీణ్, శేఖర్ నరేష్ కుమార్ ,శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం చేస్తామని సీపీఎం నగర కార్యదర్శి సుజాత అన్నారు. గురువారం మే డేని పురస్కరించుకొని నాగారం గోశాల వద్ద సుజాత జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చిందన్నారు. దీంతో షాపింగ్ మాల్,ఆస్పత్రుల్లో ఔట్ సోర్సింగ్,కార్మికులుగా పని చేస్తున్న వారు శ్రమదోపిడీ గురువతున్నారన్నారు. కార్మికులకు వ్యతిరేకమైన చట్టాలు తీసుకురాకుండా భవిష్యత్తులో ఉధృతంగా పోరాటాలు చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, రేఖ,లలిత, జమున, జ్యోతి, మాధవి, సత్యశీల, లక్ష్మి,సునీత,ఫిరంగి భాయ్,శాలుబాయ్,రాణి,రేఖ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరో టౌన్ కోర్టు కానిస్టేబుల్ సస్పెండ్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ నగరంలోని ఆరో టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే కానిస్టేబుల్ గజానంద్ జాదవ్ ను సస్పెండ్ చేస్తూ సీపీ సాయి చైతన్య ఉత్తర్వులు జారీ చేశారు. ఆరో పోలీస్ స్టేషన్ నుంచి గజానంద్ జాదవ్ జిల్లా కోర్టు లో విధులు నిర్వహిస్తున్నారు.కోర్టు లో వివిధ నేరాలకు సంబంధించిన క్రైమ్ తాత్కాలిక ప్రాపర్టీ రిలీజ్ కేసులలో పెద్ద మొత్తంలో డబ్బులు స్వీకరించి,వివిధ కేసులలో అవినీతికి పాల్పడుతున్నట్టు,అదే పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. అలాగే గజానంద్ జాదవ్ పలు ప్రయివేటు చీటీల యాజమాన్యం సహకారంతో కలిసి 4 నుంచి 5 చీటీలు వేసి తన తోటి సిబ్బంది, మిత్రులను మోసం చేసిన ఘటనలో నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఈవిషయం సీపీ దృష్టికి రావడంతో కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తు ఉత్తర్వులు జారీచేశారు.

# ఆర్టీసీలో సమ్మె సైరన్

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 1:** కామారెడ్డి జిల్లా టీజీఎస్ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ కామారెడ్డి డిపో ఆధ్వర్యంలో ఈనెల మే 7 తేదీన మొదటి డ్యూటీ నుండి జరుగు సమ్మెను జయప్రదం చేయాలని పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అడిషనల్ సెక్రెటరీ వెంకట గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలియం చేయాలని ట్రేడ్ యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, 2017 సంవత్సర వేతన సవరణ బకాయిలు చెల్లించాలని, కొత్త అలవెన్సు అమలు చేయాలని రిటైర్డ్ అయిన ఉద్యోగులకు 2017 వేతన సవరణ జరిగి అన్ని బకాయిలు చెల్లించాలని 2021 2025 వేతన సవరణలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, సిబ్బందిపై అధిక పని భారాలు తగ్గించాలని, ఎంటి డబ్ల్యూ యాక్టును అమలు చేయాలనీ బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ కారణంగా నిరపారాదులైన డ్రైవర్లను శిక్షించరాదని వారిని వైద్య పరీక్షలకు పంపాలని మహాలక్ష్మి పథకం అమలు జరిగే తప్పులకు సిబ్బందిని అక్రమంగా శిక్షించరాదని అన్నారు ఎలక్ట్రిక్ బస్సులను కేంద్రం ప్రభుత్వం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు కొని ఆర్టీసీకి ఇవ్వాలని కారుణ్య నియామకాలు రెగ్యులర్ ప్రతిపాదన కింద పని చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని అదే బస్సుల మరియు ఎలక్ట్రిక్ బస్సుల డ్రైవర్లను ఇతర సిబ్బందిని ఆర్టీసీలోనికి తీసుకోవాలని 2019 సమ్మె కాలంలో ఉద్యోగులపై నమోదు చేసిన పోలీస్ కేసులను ఎత్తివేయాలని పిఎఫ్ సిసిఎస్ నుండి యజమాన్యం వాడుకున్న డబ్బులను వాటితో సహా చెల్లించాలని ఔట్సోర్సింగ్ మరియు కాంటాక్ట పేరు మీద పనిచేస్తున్న అధికారులను సూపర్వైజర్లను తొలగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్ మూర్తి బాలాగౌడ్, శేఖర్ ,ప్రేమ్ కుమార్ గిరి బుచ్చిరెడ్డి, అంజయ్య, శ్యామ్ డిపో కమిటీ సభ్యులు పాల్గొన్నారు





## మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల జెండా ఆవిష్కరణ

**రామారెడ్డి మే 1 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే సందర్భంగా జెండా ఎగరవేయడం జరిగింది, దీనికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్, రంగు రవీందర్ గౌడ్,మాజీ ఎంపిటిసి రజిత రాజేందర్ గౌడ్ ,బండి ప్రవీణ్, సుతారి సంఘం అధ్యక్షులు దేమే రవి,భవన నిర్మాణ రంగల కార్మిక సంఘం రామారెడ్డి మండల అధ్యక్షుడు బింగి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి పూసల శివ బింగి కమలాకర్(రెడ్డిపెట్) పెయింటర్ యూనియన్ అధ్యక్షులు ఎనగుర్తి రాజనర్సు తోత్తల శ్రీనివాస్ అబ్బ శ్రీకాంత్, సుతారి సంఘం కోశాధికారి, ఏడ్ల బాలరాజ్ .ఉపాధ్యక్షులు కనుకంటి రాజు కొబ్బరి దేవయ్య, భూ%శీ%పల్లి నరేష్ లచపెట నర్సింలు బొదస్ శ్రీనివాస్ తోట చిన్న రాములు మంగలిపల్లి నారాయణ, వడ్ల నారాయణ పోగుల నర్సింలు, బొంబాయి శేఖర్, చింతకుంట కళ్యాణ్ పెయింటర్ యూనియన్ సభ్యులు సుతారీ సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది. ప్రభుత్వం భవన నిర్మాణ రంగాల కార్మికులను ఆదుకోవాలి కోరారు.



## ఇసనపల్లి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్

### తాసిల్దార్ ఉమలత

**రామారెడ్డి మే 1 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసనపల్లి బీరప్ప మరీ వద్ద ఉన్న ఐకెపి కొనుగోలు సెంటర్ ను గురువారం సాయంత్రం పరిశీలించారు. తాసిల్దారు సెంటర్ యొక్క పలు రికార్డులను పరిశీలించడం జరిగింది. ఆన్లైన్ విధానం, ట్రక్ షిట్ ఎంటర్ చేసే విధానం, ట్యాబ్ ఎంట్రీ గురించి అడిగి తెలుసుకోవడం అదేవిధంగా రైతుల యొక్క అభిప్రాయాలు తెలుసుకోవడం, హమాలీల కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సెంటర్ యొక్క కోఆర్డినేటర్ ప్రస్తుతం ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.అదేవిధంగా రైతు ల యొక్క ధాన్యం కుప్పలను చూడడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఉమ లత,ఆర్ ఐ రవికాంత్, ఐకెపి సెంటర్ సెంటర్ అధ్యక్షురాలు శ్రీదేవి, వారి సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.



## ఆర్. కృష్ణయ్యను సత్కరించిన కామారెడ్డి బీసీ సంఘం నేతలు

**కామారెడ్డి రూరల్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 01** కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణనలో కీలకంగా వ్యవహరించిన ఎంపీ(రాజ్యసభ), జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్యను జాతీయ బీసీ సంక్షేమ సంఘం%ఎ% జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత, బీసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ పాల్గొన్నారు.

## బంగారం కోసం మహిళపై అత్యాచారం, హత్య?

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 01** బంగారు ఆభరణాల కోసం ఓ మహిళను అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటన కామారెడ్డి మండలం నర్సన్నపల్లిలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. బుధవారం సాయంత్రం పొలానికి వెళ్లిన మహిళ రాత్రయినా ఇంటికి వెళ్లలేదు. గురువారం ఉదయం పొలంలో చెట్టుకు చీరతో ఉరివేసి, వేలాడుతూ కనిపించింది. దుండగులు ఆమెను అత్యాచారం చేసి, హతమార్చి, బంగారు ఆభరణాలు, కాళ్ల కడియాలు అపహరించుకుపోయారు. పోలీసులు కేసు నమోదు చేశారు.





## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**రామారెడ్డి మే 1 (ప్రజా జ్యోతి)** మండలంలోని రెడ్డిపేటకు చెందిన దూలం నీరజ-ప్రవీణులకు కూతురు జన్మించగా, అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, గురువారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దికుంట నర్స గౌడ్ తో కలిసి రూ 60 వేల రూపాయల చెక్కును లబ్దదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ..ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కుటుంబాని ఆదుకున్నందుకు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రగోతం రెడ్డి, రెడ్డి నాయక్, బండి ప్రవీణ్, కుమ్మరి శంకర్, ఎండి ఇర్షాద్, బద్ది సతీష్, మహేష్, కోలకాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.